క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కేతేపల్లి : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు. ఈ మేరకు సబ్‌స్టేషన్ పరిధిలోని కేతేపల్లి(టౌన్), చీకటిగూడెం, కొర్లపహాడ్, గుడివాడ, కొత్తపేట, ఇండస్ట్రియల్, కాసనగోడు గ్రామాల ఫీడర్‌లకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు.

బార్ అసోసియేషన్ కార్యవర్గానికి సన్మానం



కార్యవర్గాన్ని సన్మానిస్తున్న అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు

రామగిరి (నల్లగొండ) : ఇటీవల నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శుక్రవారం నల్లగొండలోని అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, కార్యదర్శి నగేష్, కార్యవర్గ సభ్యులను అఖిల బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లా వేణుగోపాలరావు సన్మానించారు. కార్యక్రమంలో కొప్పుల్ నవీన్‌శర్మ, శ్రీకాంత్, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీతారాముల పట్టాభిషేకం



మహోత్సవంలో పాల్గొన్న పీఠాధిపతులు

నకిరేకల్ : పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో విశ్వవసునామ సంవత్సరం సందర్భంగా తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన సంపూర్ణ శ్రీరామాయణ ప్రవచన కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం శ్రీసీతారాముల పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉభయవేదాంత ప్రవర్తకచార్యులు సామీరి పీఠాధిపతులు శ్రీఆర్‌కే వేదాంతం ఆధ్వర్యంలో వేడుకలు కనులపండువగా చేపట్టారు. ఈ వేడుకల్లో భరతాచార్యులు లక్ష్మీనారాయణ, కారంపూడి లక్ష్మీనారాయణ, ఆలయ చైర్మన్ గుండా వెంకటయ్య, అన్నమయ్య కళా సమితి ప్రతినిధి గాయని గండేపల్లి సుమలత, అరుణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ




పూజలు చేస్తున్న కాలనీవాసులు

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ సమీపంలోని మర్రిగూడ 13, 14వార్డుల్లో గల ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, 13వ వార్డు మాజీ కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్‌రెడ్డి భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీపంగి అర్జున్, చంద్రయ్య, బీపంగి జగ్జీవన్ రామ్, బీపంగి వినోద్, విజయ్‌కుమార్, మేడి యాదయ్య, బీపంగి భాస్కర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

కట్టంగూర్ : చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశ్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నల్లగొండ బస్టాప్ వద్ద గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి వడ్లకొండ అశోక్, సిబ్బంది జానకిరాములు, వెంకన్న, శ్రీను, సత్తయ్య, బాలచందర్, సైదమ్మ ఉన్నారు.

ఈదురు గాలులతో నేలరాలిన మామిడి



తిప్పర్తి : మండలంలోని మర్రిగూడం గ్రామంలో గురువారం రాత్రి ఈదురుగాలులకు తూడి రాంరెడ్డి మామిడి తోటలోని మామిడికాయలు పూర్తిగా రాలిపోయాయి. దీంతో రైతు రాంరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు సర్వే చేపట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

జ్యోతిబా పూలేకు ఘన నివాళి

నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాల్లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం పలు సంఘాలు, పార్టీలు, అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో పూలే చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడారు. పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని, ఆయన సేవలను కొనియాడారు.

– సాక్షినెట్‌వర్క్



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యం, తదితరులు



నకిరేకల్ : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నల్లగొండ : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



నల్లగొండ : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నల్లగొండ : నివాళులర్పిస్తున్న టీఎన్‌జీఓ నాయకులు



నల్లగొండ : నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



నల్లగొండ : నివాళులర్పిసున్న డీఎస్పీ, సీఐలు, ఎస్ఐలు



నల్లగొండ : సమావేశంలో మాట్లాడుతున్న యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి



రామగిరి(నల్లగొండ) : ఎన్జీ కాలేజీలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



తిప్పర్తి : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ పరుశురాం



చిట్యాలలో నివాళులర్పిస్తున్న నాయకులు



నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



కట్టంగూర్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



శాలిగౌరారం : ఎంపీడీఓ కార్యాలయంలో..



చండూరు : ఎంపీడీఓ కార్యాలయంలో..



మర్రిగూడ : ఎంపీడీఓ కార్యాలయంలో..



గట్టుప్పల్ : తేరట్‌పల్లిలో..



నాంపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



నల్లగొండ : ఆర్డీఓ కార్యాలయంలో..

మహిళల సాధికారతకు జ్యోతిబా పూలే కృషి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ టౌన్ : మహిళల విద్యతో పాటు సాధికారత కోసం జ్యోతిబా పూలే చేసిన కృషి అపూర్వమని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పూలే 199వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహానికి ఆమె ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఇతర అధికారులతో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక ఉద్యమకారుడిగా కుల వివక్షకు వ్యతిరేకంగా అన్ని వర్గాల సమానత్వానికి పూలే చేసిన కృషిని నేటి సమాజం ఆచరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల, మత వర్గాల బేధం లేకుండా అందరు కలిసి చదువుకునేలా రూ.200కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను రాష్ట్ర వ్యాప్తంగా స్థాపిస్తుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఆరు పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ సత్యం మాట్లాడారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, చొల్లేటి ప్రభాకర్, చక్రధర్, అదనపు ఎస్పీ రమేష్, సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, గృహ నిర్మాణ పీడీ రాజ్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి, ఆర్డీవో అశోక్‌రెడ్డి, డీఎస్పీ శివరాంరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, నేలపట్ల సత్యనారాయణ, నల్ల సోమమల్లయ్య, విశ్వనాథం పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపన్యాస పోటీలు

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా సామాజిక సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, రీజినల్ కోఆర్డినేటర్ అంతటి శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఈ నెల 12న (శనివారం) భారత రాజ్యాంగం – సామాజిక న్యాయం, 13న భారత రాజ్యాంగ ప్రవేశికను ఎలా అర్థం చేసుకున్నారు అనే అంశాలపై విద్యార్థులకు ఉదయం 10గంటలకు ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల్లో విజేతకు ప్రథమ బహుమతి రూ.1200, ద్వితీయ బహుమతి రూ.800 అందజేస్తారన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఎన్జీ కాలేజీలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



విరాళం అందజేస్తున్న దాత, గ్రామస్తులు

నార్కట్‌పల్లి : మండలంలోని కొండపాకగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన మాడ్గుల నాగేశ్వర్‌రావు శుక్రవారం పాఠశాల హెచ్ఎం హెప్సిబాకి రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో మాడ్గుల యాదగిరిరావు, వెంగల్‌రావు, తిరుగురు నగేష్, దాసరి శివ, చలపతిరెడ్డి, శివరాజ్, మేక వెంకట్‌రెడ్డి, బైరోజు నరసింహాచారి, సుధాకర్‌రెడ్డి, యాదయ్య, పరమేష్, గోపాల్, తదితరులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొండకిందిగూడెంలో శుక్రవారం లబ్ధిదారులకు ఆయన సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో ఎక్కడా కూడా సన్నబియ్యం పేదలకు అందించే సంక్షేమ కార్యక్రమం లేదని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోనాల సాయిరెడ్డి, నాయకులు బొజ్జ సుందర్, గుత్త మాధవరెడ్డి, కోట పుల్లయ్య, అంజన్‌కుమార్‌యాదవ్, సాల్మన్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

సన్నబియ్యం పేరుతో నూకలు ఇస్తున్నరు

● మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, నాయకులు

మునుగోడు : కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్‌దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ సగానికిపైగా నూకల బియ్యం ఇస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సన్నాహాక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో పార్టీ నాయకురాలు పాల్వాయి స్రవంతి, మండల కన్వనర్ మందుల సత్యం, నాయకులు మారగోని అంజయ్యగౌడ్, ఈద శరత్ బాబు, పోలగోని సైదులుగౌడ్, మేకల శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, సతీష్, సురేష్, నర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

నాంపల్లి : తెలంగాణ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 15నెలలు గడిచినా హామీలను నెరవేర్చలేక ప్రజలకు కాకమ్మకథలు చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి శ్రవంతితో కలిసి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నర్సింహారావు, పోగుల వెంకట్‌రెడ్డి, ఇట్టెం వెంకట్‌రెడ్డి, నక్క చంద్రశేఖర్, కడారి శ్రీశైలం, బాషిపాక రాములు, రామనుంజమ్, నాంపల్లి సత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పాండు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్ : నల్లగొండ పట్టణంలో నేడు నిర్వహించే ఏఐటీయూసీ జిల్లా 7వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. మహాసభకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

దేశరక్షణలో భాగస్వాములు కావాలి

నల్లగొండ టూటౌన్ : ఎన్‌సీసీ క్యాడెట్లు దేశ రక్షణలో భాగస్వాములు కావాలని గ్రూప్ కమాండర్ కల్నల్ స్వాతికుమార్ అన్నారు. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నూతనంగా ప్రారంభించిన ఎన్‌సీసీ పరేడ్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో కల్నల్ లక్ష్మారెడ్డి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, ఎన్‌సీసీ ఆఫీసర్ మచ్చేందర్ పాల్గొన్నారు.

మద్దతు ధర చట్టం చేయాలి

నల్లగొండ టౌన్ : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని రైతు సంఘం జిల్లా కార్యాలయంలో రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రైతు సంఘం రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బండా శ్రీశైలం, కుంభం కృష్ణారెడ్డి, ఊట్కూరు మధుసూదన్‌రెడ్డి, నకరికంటి జానయ్య పాల్గొన్నారు.

ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్' సభ్యులకు ఘన సన్మానం



క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న ఇంటర్నేషనల్ పీఎంజేఎఫ్ బాబురావు

నల్లగొండ టౌన్ : పట్టణంలో లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 320 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభించి శుక్రవారం నాటికి 1010 రోజులు పూరైన సందర్భంగా 16 క్లబ్బుల సభ్యులు, అధ్యక్షులను ఇంటర్నేషనల్ డైరెక్టర్ పీఎంజేఎఫ్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్‌లో భాగంగా ప్రతిరోజు ఉదయం 8గంటలకు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న అల్పాహారం లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారన్నారు. కార్యక్రమంలో నల్లగొండ లయన్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ జగిని భీమయ్య, ఫౌండేషన్ సెక్రటరీ పీఎంజేఫ్ లయన్ తీగల మోహన్‌రావు, కోఆర్డినేటర్ ట్రెజరర్ కోడె సతీష్‌కుమార్, జిల్లా గవర్నర్ ఇంజనీర్ ప్రభాకర్‌రెడ్డి యారాల, ఫస్ట్ వైస్ డిస్టిక్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ లయన్ కేవీ ప్రసాద్, ఫ్రీ మీల్స్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనేది.. రేషన్‌బియ్యం ఇచ్చేది కేంద్రమే



నార్కట్‌పల్లి : కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు

నార్కట్‌పల్లి : రాష్ట్రంలో ధాన్యం కొనేది, రేషన్‌షాపులలో సన్నబియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. గావ్ చలో – బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అక్కెనపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐకేపీ సెంటర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పజ్జూరి వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు మునుకుంట్ల గణేష్, మహిళామోర్చా జిల్లా కార్యదర్శి రాపోలు గాయత్రి, బీజేవైఎం నియోజకవర్గ మాజీ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్‌కుమార్, రాపోలు సంతోష్, మేడబోయిన శ్రీనివాస్, వడ్డేగోని రామలింగం, పురుషోత్తంరెడ్డి, తదితరులు ఉన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమం

చిట్యాల : పట్టణ పరిధిలోని శివనేనిగూడెంలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ‘గావ్ చలో..బస్తి చలో అభియాన్’ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం శివనేనిగూడెం శివారులోని చెరువులోని కంపచెట్లను తొలగించారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్, పల్లె వెంకన్నగౌడ్, జయారపు రామకృష్ణ, నాగరాజు, చంద్రారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

మర్రిగూడ : హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ జిల్లా నాయకుడు గ్యార గోపాల్ అన్నారు. బీజేపీ పిలుపు మేరకు శుక్రవారం మండలంలోని తిరగండ్లపల్లిలో గావ్ చలో – బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కీసరి రవీందర్‌రెడ్డి, అయిలి పెద్దయ్యగౌడ్, మాధవరెడ్డి, కృష్ణరెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం సందర్శన

చండూరు : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని బీజేపీ నాయకులు ‘గావ్ చలో బస్తీ చలో’ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా టీచర్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్, మాజీ జాతీయ కార్యవర్గసభ్యులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, మంచుకొండ భిక్షమయ్య, వీరేశం, శ్రీహరి, యాదగిరి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలతో మేలు

శాలిగౌరారం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆకారం లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మిలతో కలిసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ నరిగె నర్సింహ, డైరెక్టర్ గైగుళ్ల అవిలయ్య, ఐకేపీ ఏపీఎం రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, ఐకేపీ సీసీ బాలు, నాయకులు వలిశెట్టి సైదులు, ముత్తయ్య, వీవోఏలు, రైతులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జి.చినమునయ్య, ఏపీఎం వెంకట్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, యాదయ్య, బీమానాయక్ పాల్గొన్నారు.

చిట్యాల : రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ వైస్‌చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాంపల్లి, సుంకెనపల్లి, ఏపూరు గ్రామాలలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గుండ్రాంపల్లి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ ఆవుల నాగరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఏనుగు రఘుమారెడ్డి, గడకారి సైదులు, నమ్ముల విజయ్‌కుమార్, బండ క్రిష్ణయ్య, దోర్నాల రామచంద్రం, లింగస్వామి, లింగయ్య, బొందయ్య, క్రిష్ణయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

తిప్పర్తి : రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సహకరించి ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని యర్రగడ్డలగూడెం ఐకేపీ కేంద్రాన్ని ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపీఎం శ్రీదేవి, రైతులు సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.